


# మేలు కొలుపు

★

రచన :

* శ్రీ జంగంపల్లి లక్ష్మీరాజమ్. *

కాలేజీ బెల్ మ్రోగింది. స్టూడెంట్స్ అందరూ ఎవరి క్లాస్‌రూమ్‌కు వాళ్ళు వెళ్ళి కూర్చున్నారు. ఇంటర్ ఫైనల్ రూమ్‌లో మాత్రం అల్లరి తగ్గలేదు. కారణం ఎవరో క్రొత్త విద్యార్థి ఆరోజు వస్తున్నట్లు తెలియడమే!

అంతలో ప్యూన్ వచ్చి, 'ఇదేనమ్మా! మీ క్లాసురూమ్' అని చెప్పి వెళ్ళిపోయాడు.

అంతవరకు అల్లరిగా వున్న క్లాస్ నిశ్శబ్దం అయింది. అందరి కళ్ళూ గుమ్మం వైపు తిరిగాయి. తడబడుతూ రెండు కాళ్ళూ లోపలికొచ్చాయి. 'అబ్బ' అనుకున్నారంతా. ఆమె మెల్లగా ఆడపిల్ల వైపు కదిలింది. ఎక్కడ తమ ప్రక్కన కూర్చుంటుందో, ఎక్కడ తాము వైల పడతామో అన్నట్లు అందరూ చూస్తున్నారే తప్ప ఒక్కరూ ప్లేస్ ఇవ్వలేదు.

ఆ అమ్మాయి వెనుక బెంచీ వద్దకు వెళ్ళి నిల్చుంది. అనిత ఆమెవైపు ఆప్యాయంగా చూస్తూ, 'కూర్చోండి' అన్నది ప్రక్కకు జరుగుతూ...

క్లాస లోనికి లెక్చరరు రావడంతో అందరిలో చలనం వచ్చింది. లెక్చరరు అటెండెన్స తీసుకున్నాక ఆమె వైపు చూసి, 'క్రొత్తగా వచ్చారా' అని అడిగాడు.

అవునన్నట్లు తల వూపింది ఆమె.

'నేమ్ ప్లీజ్!' అడిగారు లెక్చరర్ గారు.

'సులక్షణ' గొంతుకతో జవాబిచ్చిందామె.

వెనుక నుండి ఎవరో కొంటె కోనంగి

'అబ్బ! నింగిలోని చంద్రుని కన్నా వంక వుండ వచ్చు గానీ నేలపై ఈ చంద్రుకు వంక లేదు' అన్నాడు.

సులక్షణ తల భారంగా వాలి పోయింది.

క్లాసంతా గొల్లు మన్నది గంటసేపు లెసన్ చెప్పి లెక్చరర్ వెళ్ళి పోయారు.

ఇక అడ్డేముంది. ఒకటే కామెంట్స్, అనిత-సులక్షణవైపు పరిశీలనగా చూసింది.

ఆమె నిజముగా అంద వికారంగా వుంది. నల్లటి ముఖం, సిండా స్ఫోటకం మచ్చలు, చిన్న చిన్న కళ్ళు, అందులో కొంత పెల్ల, ముఖాన్ని మించిన ముక్కు, లావుగా వున్న నల్లటి పెదవులు, జ్వరపడి ఊసి పోయినట్లున్న జత్తు, ఏ కోశానా అందం లేదు గానీ ఆమె చూపు మాత్రం చాలా అమాయకంగా, దీనముగా వుండనట్లుంది అనిత. దేవుడెందుకో పక్షపాత మంతా ఈమె పద్దే చూపించాడని జాలి పడింది.

సులక్షణ ఏదో అడుగుతుంది. అనిత నమ్మదిగా చెబుతోంది.

'కాకి, చిలుకకు స్నేహం కలిసిందోయ్' అన్నాడెవడో. తిరిగి క్లాసంతా గొల్లు మంది.


అనిత వారి వైపు కోపంగా చూసింది.

అనిత చాలా అందంగా వుంటుంది. డబ్బుంది. బాగా చదువుతోంది. అందుకే అందరూ ఆమెకు కొద్దిగా రెస్పెక్టు ఇస్తారు. అనితను చూడగానే అందరి నోళ్ళు మూత పడ్డాయి. ఏలాగో ఆరోజు అయిందనిపించారు.

SKM/SKP MULTISTAGE
CENTRIPETAL PUMPS

For Domestic & Industrial purposes

SIZES BUILT: 3/4" x 3/4", 1" x 1", 1 1/2" x 1 1/2", 2" x 2"



Grams: FRACTIONAL Phone: 24909

SKP SKM

SREE KRISHNA FOUNDRY

PAPPANAICKENPALAYAM. AVANASHI ROAD. COIMBATORE-641037

అంటూ కళ్ళొత్తుకుంది సుగుణ. అనిత బుక్స్ పట్టుకొని నెమ్మదిగా బయటకి వచ్చారు అనిత, సుగుణ. ముఖంలో బాధపడుతున్నట్టు కన్పిస్తే, ఇంకా బాధించాలనుకుంటుంది ఈ లోకం. ఎందుకు బాధపడాలి? మనం మన తిండి తింటున్నాం. వాళ్ళేమి పెట్టడం లేదు కదా! ఈ కాలేజీ జీవితం ఇంతే.

ఇక్కడ స్టూడెంట్స్ వున్నారు చూడు... నీలాంటి వారంటే ఏడిపించడం వాళ్ళ సరదా! కొద్దిగా బెదిరిస్తే తిరిగి మాట్లాడలేరు. అందుకే నువ్వు పిరికిదానిలా వుండకు. బెదరకు మరియు భయపడకు. వాళ్ళే తెలుసుకుంటారు ఇలా మాట్లాడ్డం తప్పని. 'ఏం బాధపడకు...'

'అవునూ! నువ్వు ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎక్కడ చదివావు!' అని అడిగింది.

రామగుండం ఎలక్ట్రిక్ పవర్ హౌస్‌లో పనిచేస్తూ నాన్న పోయారు. అమ్మ మిషన్ కట్టి నన్ను చదివిస్తుంది. ఇక్కడ మిషన్‌కు గిరాకీ ఎక్కువని ఇక్కడకు వచ్చాం. మా అమ్మా నేను ఇద్దరమే వున్నాము. ఎంత త్వరగా నా చదువు అయిపోతే మాకు అంత సుఖం. అమ్మ ఆరోగ్యం కూడా బాగుండటం లేదు. రోజూ రాత్రివేళ దగ్గూ, జ్వరం వస్తాయి. చదువు మానేస్తానంటే వద్దంటుంది. అమ్మను చూస్తే దిగులవుతూంది, అన్నది సుగుణ కళ్ళు నీళ్ళతో నిండగా.

సుగుణ భుజంపై చేయివేసి 'బాధపడకు సుగుణా! కష్టాలెల్ల కాలం వుండవు. మూడు సంవత్సరాలు కష్టపడితే నీ చదువైపోతది. ఎవ్వరేమన్నా పట్టించుకోవద్దు. రోజూ మనిద్దరం కల్సి వెళదాం. ఇదుగో! ఇదే మా ఇల్లు. రేపు కాలేజీకి వెళ్ళేటప్పుడు రా!' అని చెప్పి లోపలికెళ్ళింది అనిత.

సుగుణకు సంతోషం, విచారం కలగా పులకంగా కలిగాయి. అనితలాంటి స్నేహితురాలు దొరికినందుకు సంతోషం, స్టూడెంట్స్ అల్లరి తగ్గుతుందో లేదోనని భయం. భారంగా ఇంటి వైపు నడిచింది.

దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా వుంది సుగుణ కాలేజీ లైఫ్. మంత్లీ ఎగ్జామ్స్ తీసుకొన్నారు. అన్నింటిలో సుగుణకు ఫస్ట్, అనితకు సెకండు క్లాస్ మార్కులు వచ్చాయి.

'అరేయ్! జాలిపడి వేసార్రా లెక్చరర్లు' అని ఒక కామెంట్. 'నీకు తెలియదు నే చెబుతాను విను. 'సుగుణ క్లాసంతా చల్లని నల్లని వెన్నెల పంచును కదరా సుమతీ!' మరొకడి పైత్యం.

'కరెక్ట్, కరెక్ట్ బ్రదర్! ఆ చల్లదనానికి పరవశించి, మైమరచి...ఇంకా ఏమేమో అనబోతున్న విద్యార్థిని మరొక విద్యార్థి 'అవురా! నీ గోల' అని కసురుకున్నాక గోల కొద్దిగా సద్దుమణిగింది.

ఆ రోజు 'కాలేజ్ డే' స్టూడెంట్స్ అందరూ ఏదో పనివున్నట్లు హడావిడిగా తిరుగుతున్నారు.

ప్రోగ్రామ్స్ మొదలవుతున్నాయని ఎనౌన్స్‌మెంట్ చేసారు. అనిత, సుగుణ కొంచెం లేటుగా వచ్చి కూర్చున్నారు. వాళ్ళు అలా కూర్చోవడం, ఇలా కరెంట్ పోవడం ఒక్కసారిగా జరిగింది.

'ఛ! ఛ!' పాడు కరెంట్ ఇప్పుడే పోవాలా! అని ఒకరంటే, ట్యూబ్‌లైట్‌ను మించిన ట్యూబ్‌లైట్ వచ్చాక కనుమరుగైతే దీపం

ముందు దీటిలా ఉంటావని తెలిసే కరెంటు పారి పోయింది' అని మరొకరన్నారు.

సులక్షణకు సిగ్గుతో బిక్క చచ్చినట్లయింది. అనిత సానుభూతితో చూసింది. అన్యమనస్కంగా ప్రోగ్రామ్ చూసి ఇద్దరూ విడిపోయేటప్పుడు 'సులక్షణా! రేపు కాలేజీ లేదు, ఎల్లుండి వెళ్ళేటప్పుడు మా ఇంటికి రా!' అంటూ 'గుడ్ నైట్' చెప్పి వెళ్ళింది అనిత.

సులక్షణ మనసంతా దిగులుగా వుంది. వాళ్ళు అలా అన్నారని కాదు చిన్నప్పటి నుండి ఇలాంటి మాటలు విని, విని మనసు రాయి అయింది. అయినా తను వెళ్ళకుండా వుండాల్సింది. అలవాటయిన హేళనే అయినా ఒక్కొక్కప్పుడు కలుక్కు మంటుంది మనస్సు.

కాని ఇప్పుడు ఆమె దిగులంతా అమ్మను గురించే. అమెకు రాత్రి దగ్గు విపరీతంగా వచ్చింది. కొద్దిగా రక్తం పడింది. రోజూ జ్వరం వస్తుంది. ఒక వేళ అమ్మకేమయినా అయితే! వద్దు, వద్దు భగవాన్! అలాంటి ఆలోచనా రానివ్వకు. వస్తే ఏదో తీరని భయం...వణుకు' అని మనసులోనే కలవరించని దేవుడికి మొక్కులిడుతూ వడి వడిగా ఇంటి వైపు నడిచింది.

◆ ◆ ◆

సులక్షణకు కాలేజీకి వెళ్ళాలంటే మనసంతా చేదు తిన్నట్లు అవుతుంది.

ఆ రోజు అనిత, సులక్షణ కాలేజీకి కొద్దిగా ముందు వెళ్ళారు. లేడీస్ రూంకు వెళ్ళేసరికి వీళ్ళను చూసి ఓ అమ్మాయి, 'హుష్! సింగరేణి సుందరి! అదే మన సులక్షణ వంక చూస్తూ, బహు పరాక్, బహు పరాక్' అన్నది. ఇంకేముంది లేడీస్ రూమ్ అంతా పకపకలూ, కిసకిసలూనూ అవి భరించలేక అనిత, 'రావే సులక్షణా! మూర్ఖులతో మనకేం. క్లాస్ రూంలో కెళ్ళి కూర్చుందాం రా! అని చెప్పి చెయ్యి పట్టుకు తీసుకెళ్ళింది.

తీరా క్లాసురూంకి వెళ్ళేసరికి ఇద్దరికీ కళ్ళు తిరిగినంత పనయింది. బోర్డు నిండా పిచ్చి పిచ్చి రాతలు 'కరెంట్ ఆఫ్, ట్యూబ్ లైట్ను మించిన ట్యూబ్ లైట్, మచ్చల ముఖం, చార్ కోల్, రాక్షసి-బొగ్గు నువ్వు కాలేజీకి రాకు'

Regd No.
6233




Phone:
21852

✓ కటర్ బనియన్లు, ✓ డోంయా, ✓ జెట్టీలు.

అని వ్రాసి వుంది.

స్టూడెంట్స్ అందరూ వినోదంగా చూస్తున్నారు. సులక్షణకు కళ్ళ నీళ్ళు కాల్వలు కాగా అంతకు కడుపులో దేవినట్లయింది. 'అనితా! నాలాంటిది విడిగా బ్రతుకుతున్నదనే! బ్రతికితే ఇంతే! ఇవ్వాళ క్లాసు అటెండ్ చేయలేను. వెళతాను అంది గద్గదస్వరంతో సులక్షణ.

'సులక్షణా నువ్వేవ నాపచేసి పండుతోంది ఇన్నాళ్ళూ సహించాం ఇక సహించవద్దు పద ప్రిన్సిపాల్‌కు రిపోర్ట్ చేద్దాం......' అటున్న అనితను వారించింది.

'వద్దే తెలియక ఏదో రాశారు. నేనసలు చదువను అంటే అమ్మ ఊరుకోలేదు నేనే తనకు



"పెద్దిల్లు...చిన్నిల్లు"
చిత్రంలో
నూతన ప్రసాద్, ప్రియ.

ఆధారమట. నాపై ఆశలన్నీ ఉన్నాయట. చూడు అనితా! అన్నాసిద్ధి! అమ్మకోసం కాకుంటే ఈ మనుషుల మాటలకు ఎప్పుడో చచ్చిపోయేదాన్ని. అమ్మకు జ్వరం బాగా వుంది. ఇవ్వాళ రావద్దనుకున్నా! అమ్మ వెళ్ళమంది. జ్వరం తగ్గిందో, లేదో...ఇవ్వాళ నా మనసంతా బాధగా, భారంగా వుంది వెళతాను...' అని చెప్పి, ఏడుస్తూ రోడ్డెక్కింది.

ఆమెనే చూస్తూ నిలబడిన అనిత స్పీడుగా వస్తున్న లారీని, దానిని గమనించక రోడ్డుపై నడుస్తున్న సులక్షణను చూసి, 'సులక్షణా! తప్పుకో! లారీ! లారీ!' అని అరిచేసరికే ఆ అరుపు వినిపించక, ఈ లోకం చూడలేని ఈ మనుష్యుల హేళనకు చోటులేని మరో లోకాన్ని చేరుకుంది.

♦ ♦ ♦

ఆరోజు కాలేజీ సెలవు ప్రకటింపబడింది. మరునాడు సంతాప సభ జరిపారు. ప్రిన్సిపాల్ గారు సులక్షణను గురించి చెప్పి, ఆమె క్లాస్‌మేట్స్‌లో ఎవరైనా మాట్లాడమని చెప్పారు. అనిత స్టేజ్ పైకి వచ్చింది. అందరూ ఆమె వంకే చూశారు. ఆమె కళ్ళు ఏడ్చి, ఏడ్చి బాగా ఎర్రగా వున్నాయి. ముఖం చిన్నబోయి వుంది.

'డియర్ ఫ్రెండ్స్', నిన్నటి రోజున సులక్షణ మరణించింది. అంద విహీనంగా పుట్టడం ఆమె చేసిన నేరమా! లేక కురూపిగా పుడితే మాటలతో బాధపెట్టి చంపడం మీ పుస్తకాల్లో వ్రాసి ఉందా! ఆమె ఎలా వున్నా మనలాగే చదువుకుని ఉద్యోగం చేసి తన తల్లిని ఆదుకుందామనీ కాలేజీలో చేరింది. ఎన్నో ఆశలతో వచ్చిన ఆమె ఆశలన్నీ అడియాసలు

చేసాం మనం. ఎవరు ఆమె మరణానికి కారకులు? మనం...మనమే'.

మెల్లగా మొదలైన ఆమె కంఠస్వరం ఆవేశంతో తీవ్రంగా, గంభీరంగా ప్రతి ఒక్కరూ విస్మయపడేలా ధ్వనించింది. 'ఏనాడన్నా ఆమె కూడా మనలాగే మనసున్న మనిషి, ఆ మనసుకు బాధ కలిగించడం పాపమని భావించారా? ప్రతిక్షణం, ప్రతినిమిషం ప్రతీరోజూ మాటలతో బాధించారు.

నిన్నటి రోజున మీ మాటలు విని, మీ రాతలు చూసి, బాధతో పరధ్యానంగా నడుస్తున్న సుష్మ లారీక్రింద పడిపోయింది. చెప్పండి ఫ్రెండ్స్! కారణం మీరు కాదా?' దుఃఖభారంతో అనిత గొంతు మూగబోయింది.

అందరూ తలలు వంచున్నారు. పశ్చాత్తాపం ప్రతి ఒక్కరిలో కలుగసాగింది. ఆమె మరణానికి కారణం తామే అని ప్రతి ఒక్కరికి అన్పించసాగింది.

'సుష్మ మరణించింది నా కళ్ళు తెరిపించింది. ఇక నుంచి ఎవరినీ ఈ విధంగా బాధించను. విద్యార్థులందరి తరఫున నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను పోయిన మనిషి తిరిగిరాదు. సుష్మ ఆ లోకంలో వుండయినా సంతోషిస్తే, అంతే చాలు' అన్నాడు వేదిక మీదకు వచ్చిన ఒక విద్యార్థి.

సుష్మా! నాకవే! మూర్ఖులు నువ్వు పోయాక కళ్ళు తెరిచారు సుష్మా! నువ్వు శాపవశాత్తు భూమిపై పుట్టిన దేవతవే! నీ శాంతిని వ్వపోయావు నీకు శాంతి దొరికింది, నీ మరణంతో పిచ్చిదయిన నీ తల్లికి దిక్కెవరు? నాకు తోడెవ్వరు? అవిరామంగా ఏడుస్తున్న ఆమె కళ్ళు తుడుచుకొని హాల్ నుండి భారంగా బయటకు నడిచింది అనిత.



**

"నాయుడుగారబ్బాయి"

చిత్రంలో

నటశేఖర కృష్ణ,

అంబిక.

**